క్లుప్తంగా

12 గుర్తింపు కార్డుల్లో ఏదైనా చూపించవచ్చు

త్రిపురారం: ఓటరు ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒక దానిని పోలింగ్ బూత్‌లో ఎన్నికల అధికారులకు చూపించి ఓటు వేయవచ్చు. అవి: 1. ఓటరు గుర్తింపు కార్డు, 2. పాన్‌కార్డు, 3. ఆధార్ కార్డు, 4. డ్రైవింగ్ లైసెన్స్, 5. పబ్లిక్ సెక్టార్ పరిశ్రములు జారీ చేసిన ఫొటో గుర్తింపు కార్డు, 6. పింఛన్ పత్రాలు, 7. ఫొటోతో కూడిన బ్యాంక్, పోస్టాఫీస్ ఖాతా పాస్‌బుక్, 8. జాతీయ ఉపాధి హామీ కార్డు, 9. ఆరోగ్య బీమా కేంద్ర కార్మిక సంఘం జారీ చేసిన ఫొటో గుర్తింపు కార్డు, 10. పాస్‌పోర్టు, 11. ఎమ్మెల్యే, ఎంపీలు సంతకం చేసిన ఫొటో గుర్తింపు కార్డు, 12. ఎన్‌పీఆర్ కింద ఆర్‌జీఐ జారీ చేసిన ఫొటో స్మార్ట్ కార్డు.

ఎన్నికలు ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలి



కార్యకర్తలతో మాట్లాడుతున్న రఘువీర్‌రెడ్డి

త్రిపురారం : ఎన్నికలు ముగిసే చివరి క్షణం వరకు గ్రామాల్లో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీర్‌రెడ్డి కార్యకర్తలకు సూచించారు. బుధవారం మండలంలోని పెద్దదేవులపల్లిలోని దివంగత నేత రాంమూర్తి యాదవ్ నివాసంలో కాంగ్రెస్ కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అంబటి రాము, జిల్లా నాయకులు యాదవ్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు సోమయ్య, మండల ఉపాధ్యక్షుడు కృష్ణ, ఉపేందర్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

'వర్షిత'లో అరుదైన శస్త్రచికిత్స



బాధితుడితో వర్షిత ఆస్పత్రి వైద్యబృందం

మిర్యాలగూడ అర్బన్ : వ్యక్తికి చిన్నమెదడు భాగంలో ఏర్పడిన రక్తపు గడ్డలను అరుదైన శస్త్రచికిత్స ద్వారా పట్టణంలోని వర్షిత మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులు తొలగించారు. ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ కూటాల రాంబాబు బుధవారం ఆ శస్త్రచికిత్స వివరాలు వెల్లండించారు. పెద్దవూర మండలం ఊట్లపల్లి గ్రామానికి చెందిన ఈదయ్య అనే వ్యక్తి ఈనెల 12న కండ్లు తిరిగి కింద పడి పోయాడు. రోగి కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వర్షిత ఆస్పత్రికి తీసుకురాగా అతడిని పరీక్షించిన ఆస్పత్రి వైద్యులు సీటీ స్కాన్ చేసి మెదడు భాగంలో రక్తపు గడ్డలు ఉన్నట్లు గుర్తించి శస్త్ర చికిత్స చేయాలని రోగి బంధువులకు సూచించారు. రోగి కుటుంబ సభ్యుల అనుమతి మేరకు ఆస్పత్రి వైద్య బృందం డాక్టర్ శశాంక్, డాక్టర్ సుగందినీ, డాక్టర మణిరత్నంలు క్రినిమాటమి ఆపరేష్ చేసి తొలగించారు. ఆ వ్యక్తి బుధవారం డిశ్చార్జి చేశారు. కాగా రోగి ఈదయ్యను ప్రాణాపాయ స్థితినుంచి బతికించిన వైద్య బృందానికి ఆయన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

పోలింగ్‌కు సర్వం సిద్ధం



మిర్యాలగూడ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ కర్ణన్



హాలియా : ఎన్నికల సామగ్రి తీసుకుని పోలింగ్ కేంద్రాలకు వెళ్తున్న సిబ్బంది

- ఉదయం 5.30 గంటలకే మాక్ పోలింగ్
- సమస్యాత్మక కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ

మిర్యాలగూడ : అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణలో భాగంగా గురువారం జరగనున్న పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి చేశారు. మిర్యాలగూడ డీఆర్‌సీ నుంచి పోలింగ్ సామగ్రితో సిబ్బంది, అధికారులు తరలివెళ్లారు. పోలింగ్ సామగ్రి పంపిణీని ఆర్‌డీఓ చెన్నయ్య ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 263 పోలింగ్ బూత్‌ల పరిధిలో 178 బూత్‌లలో వెబ్‌క్యాస్టింగ్ నిర్వహణ ఉంటుందని, 42 పోలింగ్ బూత్‌లలో మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు తెలిపారు. 30 రూట్లలో 56బస్సుల ద్వారా పోలింగ్ సామగ్రి, సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు. ఉదయం 5.30గంటలకు పోలింగ్ కేంద్రాల్లో మాక్ పోలింగ్ ఉంటుందని, ఆయా పోలింగ్ బూత్‌ల పరిధిలో ఏజెంట్లు ఉదయం 5గంటలకే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. రాజకీయ పార్టీల వారు ఎన్నికల కమిషన్ నిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు. నియోజకవర్గ పరిధిలో ఎక్కడైనా డబ్బు, మద్యం, ఇతర బహుమతులు పంపిణీ చేసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. అలాగే మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో 2,31,391 మంది ఓటర్లు ఉండగా వీరిలో 1,17,455 మంది మహిళలు, 1,13,911 మంది పురుషులు, 25 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా 111 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

జిల్లాలోని ఆరు నియోజకవర్గాల పరిధిలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని రాజకీయ పార్టీల వారు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కర్ణన్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 576 సమస్యాత్మక పోలింగ్ బూత్‌లు ఉన్నాయని, వీటి వద్ద సాయుధ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఆయన వెంట మిర్యాలగూడ ఆర్‌డీఓ చెన్నయ్య, డీఎస్పీ వెంకటగిరి ఉన్నారు.

ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో ఎన్నికల ఏర్పాట్లను బుధవారం కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ప్రతి పోలింగ్ స్టేషన్‌పై గట్టి నిఘా ఉంటుందని, ఇందుకు గాను వెబ్ క్యాస్టింగ్, మైక్రో అబ్జర్వర్లు, మొబైల్ రికార్డింగ్ టీంలు పని చేస్తాయని తెలిపారు.అనంతరం స్థానిక అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు.

నాగార్జున సాగర్‌లో..

హాలియా : సాగర్ నియోజకవర్గ అసెంబ్లీ పోలింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ కర్ణన్ అన్నారు. బుధవారం హాలియాలోని ఐటీఐ కళాశాల్లో అసెంబ్లీ పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను ఆయన ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఐటీఐ కళాశాల్లో స్ట్రాంగ్ రూం, ఎన్నికల సామగ్రిని పరిశీలించడంతో పాటు ఈవీఎంలు, వీవీప్యాట్స్ భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

డీఆర్‌సీ కేంద్రాల నుంచి పోలింగ్ స్టేషన్లకు..

నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని హాలియా పట్టణంలోని ఐటీఐ కళాశాలో ఏర్పాటు చేసిన డీఆర్‌సీ (డిస్ట్రిబ్యూషన్ సెంటర్) నుంచి బ్యాలెట్ బాక్స్‌లు, సిరా, స్వస్తిక్ స్టాంపులతో పాటు ఎన్నికల సామగ్రితో సిబ్బంది వారికి కేటాయించిన వాహనాల్లో ఆయా పోలింగ్ కేంద్రాలకు బుధవారం బయలుదేరారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఉన్న 2, 33, 412 మంది ఓటర్లు ఉండగా వారిలో మహిళా ఓటర్లు 1,18,640 మంది ఉండగా పురుషులు 1,14,752 మంది, జెండర్స్ 20 ఉంది ఉండగా నియోజకవర్గంలో 299 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. నియోజకవర్గం పరిధిలో 32సెక్టార్ రూట్లను ఏర్పాటు చేయడంతో పాటు 234పోలింగ్ ప్రదేశాల్లో 299పోలింగ్ కేంద్రాలను అధికారులు సిద్ధం చేశారు. ఇందులో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 74ఉండగా మహిళా పోలింగ్ కేంద్రాలు ఐదు, మోడల్ పోలింగ్ కేంద్రాలు ఐదు, దివ్యాంగుల పోలింగ్ కేంద్రం ఒకటి, యూత్ పోలింగ్ కేంద్రం ఒకటి, వెబ్కాస్టింగ్ పోలింగ్ కేంద్రాలు 161 ఉన్నాయి. ఇందుకుగాను స్టేజ్-1, స్టేజ్-2, పీఓ, ఏపీఓ, ఓపీఓలతో పాటు సుమారు 2800 మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొననున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ తెలిపారు.

308 పోలింగ్ కేంద్రాల్లో..

దేవరకొండ : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం జరగనున్న పోలింగ్‌కు అన్ని పూర్తి చేశారు. దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా 2,51,622 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందుకుగాను నియోజకవర్గ పరిధిలో మొత్తం 308 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాట్లు చేశారు. దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూని యర్ కళాశాలలో ఈవీఎంలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్‌లను సిద్ధం చేశారు. అక్కడి నుండి ఈవీఎంలు, ఎన్నికల సామగ్రి పోలింగ్ స్టేషన్ల వారిగా బుధవారం ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాల ద్వారా పోలిస్ భద్రత మధ్యల అధికారులు పోలింగ్ కేంద్రాలకు తరలించారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఇప్పటికే రెవెన్యూ, పోలీస్ అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. కాగా 31 రూట్లకు గాను 357మంది పీఓలు మరో 357 మంది ఏపీఓలు, 714మంది ఓపీఓలు ఎన్నికల విధులు నిర్వహించనున్నట్లు ఆర్‌డీఓ శ్రీరాములు పేర్కొన్నారు.

పటిష్ట బందోబస్తు

పోలింగ్ నేపథ్యంలో ఇప్పటికే పోలీస్‌శాఖ పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసింది. నియోజకవర్గ పరిధిలోని ఆయా పోలింగ్ స్టేషన్ల వారిగా పోలీస్ సిబ్బందిని నియమించింది. నియోజకవర్గ పరిధిలో ఇద్దరు ఒక డీఎస్పీతో పాటు, 8మంది సీఐలు, 12 మంది ఎస్ఐలు,300మంది కేంద్ర బలగాలు,మరో 500మంది పోలీస్ బలగాలతో బందోబస్తు నిర్వహించనున్నట్లు దేవరకొండ డీఎస్పీ గిరిబాబు తెలిపారు. మొత్తం 61సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.



దేవరకొండ : డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద పోలింగ్ సామగ్రితో సిబ్బంది



హాలియా : ఎన్నికల సామగ్రిని తరలించేందుకు సిద్ధంగా ఉన్న వాహనాలు



మిర్యాలగూడ : డీఆర్‌సీ నుంచి పోలింగ్ కేంద్రానికి వెళ్లడానికి బస్సు ఎక్కుతున్న సిబ్బంది



దేవరకొండ : సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు బస్సులో తరలివెళ్తున్న ఎన్నికల సిబ్బంది, పోలీసులు



దేవరకొండ : డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ కేంద్రానికి వెళ్తున్న పోలీసు సిబ్బంది



పోలింగ్ సామగ్రి పంపిణీపై అధికారులకు సూచనలు ఇస్తున్న రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్

ప్రజా నాయకుడిని ఎన్నుకుంటాం

నూతన ఓటర్ల మనోగతం

నూతనంగా ఓటు హక్కు పొందిన యువత తమ ఓటును ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే నాయకుడికే ఓటు వేస్తామంటున్నారు. అలాగే పేదలకు సేవా చేసే వారినే ఎన్నుకోవాలంటున్నారు. ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచిస్తున్నారు. బుధవారం వారు ఓటు హక్కును మొదటి సారి వినియోగించుకోవడంపై 'సాక్షి'తో వారి అభిప్రాయాలను పంచుకున్నారు. - సాక్షి నెట్‌వర్క్

ఓటు వజ్రాయుధం లాంటిది



ఓటు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు. ఇది ఒక వజ్రాయుధంలాంటిది. కానీ రాజ్యాంగం కల్పించిన హక్కును తాను మొదటి సారిగా వినియోగించుకుంటున్నాను. నాకు చాలా ఆనందంగా ఉంది. పేదలకు నిత్యం అండగా ఉండటంతో పాటు అభివృద్ధి చేసే నాయకుడికి ఓటు వేస్తాం.

– సాయిచరణ్, మిర్యాలగూడ

ఓటు వేసేందుకు ఎదురుచూస్తున్నా



మొదటిసారిగా ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఎదురు చూస్తున్నాను. అది నేటితో తీరనున్నది. ఆ సమయం కోసం వేచి చూస్తున్నాను. ఓటు అనేది ప్రజాస్వామ్యానికి మూలస్తంభం లాంటిది. పవిత్రమైన ఓటును అపవిత్రం చేయొద్దు. ప్రతి ఒక్కరూ మంచి నాయకుడిని ఎన్నుకోవాలి. గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే మంచి నాయకుడిని ఎన్నుకోవాలి.

– కూన్‌రెడ్డి నోబుల్‌రెడ్డి, బీటెక్ విద్యార్థి, బట్టుగూడెం, పెద్దవూర

మంచి పాలన అందించే వారికే ఓటు వేస్తా



ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి పాలన అందించే నాయకుడికే ఓటు వేస్తా, మంచి పాలన అందిచే నాయకుడికే ఓటు వేస్తా.. విద్యకు అధిక ప్రాధన్యం ఇచ్చే విధంగా ఉండాలి. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కట్టుబడి ఉండాలి. ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి. మొదటి సారి ఓటు వేసే అవకాశం రావడంతో అనందంగా ఉంది. సమాజంలో ఓటు ఏంతో విలువైంది ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి.

– గుడెల్లి శివాని, త్రిపురారం

ఉచిత విద్య, వైద్యం అందించాలి



విద్యతోపాటు వైద్యాన్ని ఉచితంగా అందించే నాయకుడికే మొదటిసారిగా వినియోగించుకుంటున్న నా ఓటు వేస్తా. కార్పొరేట్ స్థాయిలో చదివే విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యనందించాలి. సమాజంలో మార్పు యువత చేతిలోనే ఉంది. యువత తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి.

– తుమ్మల నిథిన్‌రెడ్డి, డిండి

ఉపాధి అవకాశాలు కల్పించాలి



అడవిదేవులపల్లి : యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలి. యువతకు జీవనోపాధి కల్పించిన వారికి మాత్రమే ఓటు వేస్తా. నిరుద్యోగ సమస్యను పరిష్కరించే వారికి ఓటు వేస్తాను. నూతనంగా ఓటు వచ్చిన వారు ఓటు హక్కు తప్పని సరిగా వినియోగించుకోవాలి. నిరుద్యోగ సమస్య అధికంగా ఉన్నందున పరిష్కారా మార్గం చూపించాలి.

– గొదుగు శిరీష, అడవిదేవులపల్లి

మంచి అభ్యర్థికి ఓటేస్తా



ఓటు హక్కు చాలా గొప్పది. దేశ భవిష్యత్‌ను నిర్ణయించేది. సమర్థవంతమైన పాలకులను ఎన్నుకునేందుకు రాజ్యాంగ కల్పించిన గొప్ప ఆయుధం. ప్రలోభాలకు లోనై ఓటును దుర్వినియోగం చేయొద్దు. సేవాభావం ఉన్న వారిని సమాజానికి మంచి చేసే వారినే ఎన్నుకోవాలి. విద్యావంతులు, యువత ఓటు ఆవశ్యకతపై నిరక్షరాస్యుల్లో అవగాహన కల్పించాలి. తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోబోతున్నందుకు ఆనందంగా ఉంది.

– కట్టెబోయిన అనూష, గార్లకుంటపాలెం

చాలా ఆనందంగా ఉంది



నేను మొదటి సారిగా ఓటును వినియోగించుకుంటున్నందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. కానీ ప్రస్తుతం నిరుద్యోగం పెరుగుతున్నందున నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి. ఉచిత విద్య, వైద్యం అందించే వారికి మాత్రమే ఓటు వేయాలనే సంకల్పం ఉంది. యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలి.

– బి. మేఘనాథ్, మిర్యాలగూడ

ఉద్యోగ అవకాశాలు కల్పించే వారికే మద్దతు



యువతకు ఉద్యోగ అవకాశాల కల్పించే ప్రభుత్వానికే నా మద్దతు. మొదటిసారిగా వేయబోతున్న నా ఓటు ఒక మంచి నాయకుడిని గెలిపించేదిగా ఉండాలని కోరుకుంటున్నాను. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య దేశంలో ఒక మంచి నాయకుడిని, తద్వారా మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి. ప్రతి ఏడాది ఉద్యోగ క్యాలెండర్‌ను ప్రకటించే ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలి.

– ఉమా, బీఎస్సీ నర్సింగ్, పెద్దవూర

అభివృద్ధి చేసే వారికి ఓటు వేస్తా



అభివృద్ధి చేసే వారికి ఓటు వేస్తా. మొదటి సారి ఓటు హక్కు రావడం వల్ల ఎంతో ఆనందంగా ఉన్నది. పోటీ చేస్తున్న వారిలో అర్హులైన వారిని గుర్తించడానికి ప్రయత్నం చేస్తున్న. అలాంటి వారిని గుర్తించి ఓటును వినియోగించుకుంటాను.

– తీగల సాయి అర్షిత

ఆదర్శ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

దేవరకొండ : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాల్లో ఈ సారి ప్రత్యేక బూత్‌లను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా చింతపల్లి, దేవరకొండ, కొండమల్లేపల్లి, డిండి, పీఏపల్లి మండలాల్లో ఒకటి చొప్పున మహిళా ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. చింతపల్లి, దేవరకొండ, కొండమల్లేపల్లి, డిండి, పీఏపల్లి మండలాల్లో ఒక్కో మోడల్ పోలింగ్ కేంద్రాలను అధికారులు ఇప్పటికే సిద్ధం చేశారు. అంతేగాకుండా దేవరకొండ మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్‌బూత్‌లో ఒక పీడబ్ల్యూడీ బూత్‌ను అధికారులు ఏర్పాటు చేశారు. ఈ సారి ప్రత్యేకంగా యువత, దివ్యాంగులు, మహిళల కోసం ప్రత్యేక బూత్‌లను ఏర్పాటు చేశారు. ఇందుకు గాను ఆయా పోలింగ్ కేంద్రాలను ప్రత్యేకంగా సిద్ధం చేశారు.

నాగార్జునసాగర్‌లో 12 కేంద్రాలు

హాలియా : నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ వ్యాప్తంగా 12ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. వాటిలో మహిళా పోలింగ్ కేంద్రాలు ఐదు, మోడల్ పోలింగ్ కేంద్రాలు ఐదు, వికలాంగుల పోలింగ్ కేంద్రం ఒకటి, యూత్ పోలింగ్ కేంద్రం ఒకటి ఉన్నాయి. మహిళా పోలింగ్ కేంద్రాలలో నందికొండ మున్సిపాలిటీ లోని బాలికల ఉన్నత పాఠశాల విజయపురి హిల్ కాలనీ కాగా, ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాల విజయపురి పైలాన్, తిరుమలగిరి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలగిరి, హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, త్రిపురారం మండలంలోని త్రిపురారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా మోడల్ పోలింగ్ కేంద్రాలను గుర్రంపొడు మండలంలోని జడ్పీహెచ్ఎస్ గుర్రంపోడు, నిడమనూరు మండలంలోనిఎంపీపీఎస్ కొత్తగూడెం, అనుముల మండలంలోని ఎంపీపీఎస్ పంగవానికుంట, నిడమనూరు మండలంలోని ముకుందాపురం జెడ్పీహెచ్ఎస్, త్రిపురారం మండలంలోని ఎంపీపీఎస్ స్కూల్ పలుగుతండ లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. దివ్యాంగుల పోలింగ్ కేంద్రాన్ని హాలియా పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ , తిరుమలగిరి మండలం లోని ఎంపీపీ ఎస్ రంగుండ్లలో యూత్ పోలింగ్ కేంద్రాన్ని అధికారులు ఏర్పాటు చేశారు.

మాడుగులపల్లి : మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని తోపుచర్ల, నల్లగొండ నియోజకవర్గంలోని కొత్తగూడెం గ్రామాల్లో ఆదర్శ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిని సకల హంగులతో ఓటర్లను ఆకర్షించేలా తీర్చిదిద్దారు. పోలింగ్ కేంద్రాల ఆవరణలో షామియానాలు, కూర్చునేందుకు కుర్చీలు, తాగునీరు ఏర్పాటు చేశారు. ద్వారాలను అరటి ఆకులు, పూల తోరణాలను అలంకరించారు.

పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది



అడవిదేవులపల్లి జెడ్పీహెచ్ఎస్ పోలింగ్ కేంద్రానికి వస్తున్న ఎన్నికల సిబ్బంది



త్రిపురారం : పోలింగ్ స్టేషన్‌కు చేరుకున్న ఎన్నికల సిబ్బంది

త్రిపురారం : మండలంలోని 32 గ్రామ పంచాయతీల్లోని పోలింగ్ కేంద్రాకలు సిబ్బంది బుధవారం చేరుకున్నారు. ఈవీఎంలు, వీవీప్యాట్స్, ఇతర సామగ్రితో పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు చేస్తున్నారు. త్రిపురారంలో మహిళ ఓటర్ల సౌకర్యార్థం ప్రత్యేక మహిళ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కాగా మండల వ్యాప్తంగా గ్రామాల్లో 48 పోలింగ్ బూత్‌ల పరిధిలో పురుషులు 17690, మహిళలు 18263, ఇతరులు 04 మొత్తం 35957మంది ఓటర్లు ఉన్నారు. కేంద్ర బలగాలు, పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. సమస్యాత్మక గ్రామాల్లో బందోబస్తును పోలీసులు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

మాడుగులపల్లిలో 30వేల ఓటర్లు

మాడుగులపల్లి : శాసనసభ ఎన్నికల పోలింగ్‌కు మాడుగులపల్లి మండలంలో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలోని మిర్యాలగూడ, నాగార్జున సాగర్, నల్లగొండ నియోజకవర్గాల పరిధిలోని 28 గ్రామాల్లోని ఓటర్ల కోసం 41 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 28 గ్రామాల్లోని సుమారు 30వేల మంది ఓటర్లు గురువారం తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ప్రిసైడింగ్ అధికారి, సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఇద్దరు ఇతర పోలింగ్ అధికారులను కేటాయించారు. అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసుశాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసింది. పాములపాడు, చిరుమర్తి, ఆగామోత్కూరు సమస్యాత్మక గ్రామాలు కావడంతో ఇక్కడ సీఆర్‌పీఎఫ్ భద్రతా సిబ్బందిని అదనంగా కేటాయించారు.

పోలింగ్ కేంద్రానికి తరలివచ్చిన సిబ్బంది

అడవిదేవులపల్లి : మండలంలోని 13 గ్రామ పంచాయితీ పరిధిలోని 17 పోలింగ్ కేంద్రాలున్నాయి. వీటి పరిధిలో పోలింగ్ సిబ్బంది 68మంది వచ్చారు. మండలంలోని బాల్నేపల్లి, చిట్యాల, బంగారుకుండ గ్రామలు సమస్యాత్మక గ్రామాలు కాగా అక్కడ పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన

పెద్దవూర : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటు పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల మ్యాన్ పవర్ నోడల్ అధికారి, జిల్లా విద్యాశాఖాధికారి భిక్షపతి మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో మౌలిక వసతులను, ఏర్పాట్లను పరిశీలించి, ఎన్నికల అధికారులకు తగిన సూచనలు, సలహాలు అందించారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.

రూ.4.95లక్షల నగదు స్వాధీనం


హాలియా: వాహనాల తనిఖీల్లో భాగంగా రూ.4.95 లక్షల నగదును బుధవారం స్వాధీనం చేసుకున్నట్లు హాలియా ఎస్ఐ శోభన్‌బాబు తెలిపారు. హాలియా సెంటర్‌లో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుముల, మదార్‌గూడెం గ్రామాలకు చెందిన ఓటర్లను ప్రభావితం చేసేందుకు ఓ కాంగ్రెస్ కార్యకర్త వాహనంలో నగదును తరలిస్తుండగా స్వాధీనం చేసుకుని సీజ్ చేశామని, ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నాట్కో ట్రస్టు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరంలో నాట్కో సిబ్బంది

నాగార్జునసాగర్ : నాట్కో ఫార్మా వ్యవస్థాపకులు నన్నపనేని వెంకయ్యాచౌదరి జన్మదినం సందర్భంగా మంగళవారం నాట్కో ట్రస్టు ఆధ్వర్యంలో నాగార్జునసాగర్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. నాట్కో సిబ్బంది, పరిసర ప్రాంతాల యువకులు 130 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్‌లు రామకృష్ణ, డాక్టర్ రంజిత్, డాక్టర్ చైతన్య, విజయ ప్రవీణ్, జయంత్, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.


జై కాంగ్రెస్!
జైజై కాంగ్రెస్!!
చెయ్యి గుర్తుకు ఓటేద్దాం.. బత్తుల లక్ష్మారెడ్డి (BLR)గారిని గెలిపిద్దాం..
ఎన్నికల బ్యాలెట్ బాక్స్‌లో
క్రమ సంఖ్య 3 లో హస్తం గుర్తుపై ఓటు వేసి
బత్తుల లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించ ప్రార్థన
కాంగ్రెస్ గ్యారంటీ కార్డు
SR. NO. NAME OF CANDIDATE SYMBOL
1.
2.
3. బత్తుల లక్ష్మారెడ్డి
4.
5.
6.
7.
8.
9.
10.
11.
12.
13.
14. NOTA
మహాలక్ష్మి
మహిళలకు
• ప్రతినెలా ₹2500
• ₹500కే గ్యాస్ సిలిండర్
• ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం
రైతు భరోసా
ప్రతి ఏటా
•₹15000
•₹12000
• వరి పంటకు ₹500 బోనస్
గృహ జ్యోతి
ప్రతి కుటుంబానికి
200 యూనిట్ల
ఉచిత విద్యుత్
ఇందిరమ్మ ఇండ్లు
ఇంటి స్థలం & ₹5 లక్షలు
యువ వికాసం
విద్యార్థులకు ₹5 లక్షల
విద్యా భరోసా కార్డు
తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్
చేయూత
₹4000
₹10 లక్షల
బత్తుల లక్ష్మారెడ్డి (BLR)
మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి
హస్తం గుర్తుకే మన ఓటు


చెయ్యి గుర్తుకు ఓటేద్దాం.. బాలునాయక్ నేనావత్‌ను గెలిపిద్దాం..
ఎన్నికల బ్యాలెట్ బాక్స్‌లో క్రమ సంఖ్య 2 లో హస్తం గుర్తుపై ఓటు వేసి
CPI బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాలు నాయక్ నేనావత్ ని
అత్యధిక మెజారిటీ తో గెలిపించగలరు
కాంగ్రెస్ గ్యారంటీ కార్డు
SR. NO. NAME OF CANDIDATE SYMBOL
1.
2. బాలు నాయక్ నేనావత్
3.
4.
5.
6.
7.
8.
9.
10.
11.
12.
13.
14. NOTA
మహాలక్ష్మి
మహిళలకు
• ప్రతినెలా ₹2500
• ₹500కే గ్యాస్ సిలిండర్
• ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం
రైతు భరోసా
ప్రతి ఏటా
•₹15000
•₹12000
• వరి పంటకు ₹500 బోనస్
గృహ జ్యోతి
ప్రతి కుటుంబానికి
200 యూనిట్ల
ఉచిత విద్యుత్
ఇందిరమ్మ ఇండ్లు
ఇంటి స్థలం & ₹5 లక్షలు
యువ వికాసం
విద్యార్థులకు ₹5 లక్షల
విద్యా భరోసా కార్డు
తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్
చేయూత
₹4000
₹10 లక్షల
మీ
బాలు నాయక్ నేనావత్
దేవరకొండ నియోజకవర్గ
కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి
హస్తం గుర్తుకే మన ఓటు